కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

• మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

బీమా చెక్కును అందజేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాల మూరు, జనవరి 5: పార్టీ కార్యక ర్తలకు తమ పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొ న్నారు. మహబూ బ్‌నగర్ రూరల్ మండ లంలోని జమిస్తా పూర్‌కు చెందిన బీఆర్ ఎస్ కార్యకర్త పాషా రైలు ప్రమాదంలో మృతిచెందాడు. బీఆర్ఎస్ సభ్యత్వం పొంది ఉండడంతో పాషాకు పార్టీ మంజూ రైన రూ.2లక్షల బీమా చెక్కును మాజీ మంత్రి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ముడా మాజీ డైరెక్టర్ ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు రాఘవేందర్ గౌడ్ మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య, తిరుపతయ్య, మోతీలాల్, అశోక్‌యాదవ్, మల్లేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేనివి

ఎంవీఎస్‌లో టాయిలెట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

• *ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి*

మహబూ బ్‌నగర్, జనవరి 5: గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేనివని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీని వాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని విజన్ గార్డెన్‌లో గ్రామీణ వైద్యుల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వానికి మీ సమస్యలను తీసుకువెళ్లి న్యాయం చేస్తానని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అంతకు ముందు గ్రామీణ వైద్యులు ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. దేవరకద్రలో పనిచేస్తున్న ఆర్ఎంపీ డాక్టర్ సర్దార్ కూతురుకు నారాయణపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్ రావడంతో అమ్మాయిని ఎమ్మెల్యే ప్రశంసించి, సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనం ద్‌గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ప్రవీణ్ కుమార్, సాన్వి హాస్పిటల్ డా. వాసు చైతన్య, గ్రామీణ వైద్యుల సంఘం అధ్య క్షుడు శ్రావణ్‌కుమార్, సురేందర్, శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి పర్యటనతోనే సమస్యలు పరిష్కారం

మహ బూబ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 5 : క్షేత్రస్థాయి పర్యటనలతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మహబూ బ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా స్‌రెడ్డి అన్నారు. ఆదివారం క్రిస్టియన్‌పల్లిలోని ఎంవీఎస్ జూనియర్ కళాశాలలో నిర్వ హించిన శ్రమదాన కార్యక్రమంలో మహబూ బ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనం ద్‌గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో తరగతి గదులు, మౌలిక సదుపా యాలు, మూత్రశాలలు, టాయ్‌లెట్లు పరి శీలించారు. పలు అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులతో సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పార్టీలకు అతీతంగా ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం భగీర థ‌కాలనీలో పర్య టించారు. నిరుప యోగంగా ఉన్న పార్కులో ముడా నిధులతో నూతనంగా ఆహ్లాదం పంచేలా పార్కు నిర్మాణం చేపట్టాలని ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్‌కు సూచించారు.

రూ.3,12,111లు విరాళం

మహబూ బ్‌నగర్ విద్యానిధికి రిషి విద్యాసంస్థల డైరెక్టర్లు పూజిత మోహన్, చంద్రకళ వెంకట్, సుశాంత్ కృష్ణ తదితరులు రూ.2ల క్షలు విరాళం అందించారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయ సుంద రీకరణ కమిటీ అధ్యక్షుడు పోల శ్రీనివాస్ రూ.51వేలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చలువగాలి శ్రీనివాస్‌రాజు రూ.50వేలు, మహ బూబ్‌నగర్ పట్టణం తిరుమలదేవునిగుట్ట ప్రాంతానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు దోమ పరమేశ్వర్ రూ.11,111లు విరాళం అందించారు.

జిల్లాలో 30 పోలీస్ యాక్టు అమలు

నారాయణపేట, జనవరి 5: పేట జిల్లాలో ఈనెల 31 వరకు 30 పోలీస్ యాక్టు అమలులో ఉంటుందని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. 30 పోలీస్ యాక్టు అమలులో ఉన్న కారణంగా జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమా వేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు నిర్వహించరాదన్నారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడి యాలో అనవసరమైన విషయాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందుస్తు అనుమతి తీసుకోవాలన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

నారాయణపేట, జనవరి 5: మద్యం తాగి వాహనాలు నడపరాదని పీఎస్సై గాయత్రి సూచించారు. ఆదివారం పట్ట ణంలో వాహనాల తనిఖీ నిర్వ హించారు. పలు వాహనదారులకు బ్రీత్ అన లైజర్‌తో డ్రంకన్ కండీషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించడం జరు గుతుందన్నారు. మద్యం సేవించిన కేసులు పునరావృతం అయితే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరు గుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్సై ఆంజ నేయులు వాహనదారులు పాల్గొన్నారు.

బ్రీత్ అనలైజర్‌తో పరీక్షిస్తున్న పీఎస్సై గాయత్రి

ఈత కోసం వెళ్లి యువకుడు గల్లంతు

ధన్వాడ, జనవరి 5: మండల కేంద్రంలోని వేంక టేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి ఈత కోసం వెళ్లి యువకుడు బాలస్వామి గల్లం తైన ఘటన చోటుచేసుకున్నది. స్థానిక పోలీసులు, అగ్నిమాపక అధికారులు బాలస్వామి కోసం శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు గాలిస్తున్నారు. మృత దేహాన్ని చూసేందుకు గ్రామానికి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున వేంక టేశ్వర స్వామి ఆల యానికి చేరు కొని వీక్షిస్తున్నారు.

బావి వద్ద గుమ్మి కూడిన జనం

బాలల హక్కులను కాపాడాలి

• సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్

నారాయణపేట, జనవరి 5: బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్ అన్నారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో బాలల హక్కులు, చట్టాల అమలు, రక్షణ, సంరక్షణ తదితర అంశాలపై చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ సభ్యులకు రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ ఆదివారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడారు. జిల్లాలో ఏర్పడిన చైల్డ్ ఫ్రెండ్లీ స్కీం, న్యాయసేవల విభాగం బాధ్యతలు, ఈ ఏడాదిలో ప్యానెల్ లాయర్స్, పారా లీగల్ వలం టీర్లు చేయాల్సిన పనులు, గ్రామీణ ప్రాంతాల్లో చేప ట్టాల్సిన అవగాహన కార్యక్రమాలపై వివరించారు. అదేవిధంగా రాజ్యాంగంలో పిల్లల కోసం పొందుపరిచిన ఆర్టికల్స్, బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం తదితర అంశాలపై తెలియ జేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ రాజేంద్రకుమార్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ తిరుపతయ్య, డిఫెన్స్ కౌన్సిల్స్ లక్ష్మీపతి గౌడ్, నాగేశ్వరి, కమిటీ సభ్యులు, ప్యానల్ అడ్వకేట్లు, పారా లీగల్ వలం టీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్

జిల్లాస్థాయి షూటింగ్ బాల్ ఎంపికలు

మక్తల్, జనవరి 5: తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసి యేషన్ అధ్యక్ష, కార్యదర్శుల ఆదేశాల మేరకు జిల్లాస్థాయి షూటింగ్ బాల్ ఎంపికలు నిర్వ హించినట్లు షూటింగ్ బాల్ అసోసి యేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలం పేర్కొన్నారు. ఆదివారం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో జిల్లాస్థాయి మహిళలు, పురు షుల షూటింగ్ బాల్ ఎంపిక ప్రక్రియను చేప ట్టారు. ఈ ఎంపికల్లో ప్రతిభ కన బరిచిన మహిళలు, పురు షులను రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్‌కి ఎంపికైన వైష్ణవి, మేఘన, వర్ష, మనీషా, తేజస్విని, నవ్య శ్రీ, ఐశ్వర్య, శ్రీలత, రేణుక, అరుణ, పురుషుల విభాగంలో రమేశ్, విష్ణు, అనిల్, శివరాజ్, సందీప్, చంద్ర శేఖర్, రవి, శివ కుమార్, శంకర్ ఈనెల 7న హైదరాబాద్ దోమల గూడ ఫిజికల్ ఎడ్యు కేషన్ కాలేజీలో జరిగే సౌత్ జోన్ జాతీయ స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా రమేశ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యా యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు

బాధిత కుటుంబానికి పరామర్శ

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల, జనవరి 5: మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఉద్యోగి తప్పెట కృష్ణయ్య ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదివారం తప్పెట కృష్ణయ్య దశదినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య కుమారుడితోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మృతికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కృష్ణారెడ్డి, శ్రీకాంత్, శేఖర్‌రెడ్డి, ఇర్ఫాన్, నర్సిం హులు, కరాటే శ్రీను తదితరులు ఉన్నారు.

గ్యార్వీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

జడ్చర్ల లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగసాల దగ్గర కార్యాలయం వద్ద నిర్వహించిన గ్యార్వీలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసి యేషన్ ఆధ్వర్యంలో లక్ష్మారెడ్డిని శాలువాలతో సన్మానించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నారాయణపేట రూరల్, జనవరి 5: రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పేట మండలంలోని చిన్నజట్రం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. పేట 9వ వార్డు కౌన్సిలర్, అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా అధ్యక్షుడు మహేశ్ హాజరై పోటీలను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక ధృడత్వంతోపాటు మానసిక ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నగేశ్, గ్రామస్తులు తిమ్మయ్య, రాజు, నరేందర్, చంటి, అశోక్, అరుణ్, భరత్, వెంకి తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో జిల్లా పథకాలు

ప్రశంసా పత్రాలు అందుకుంటున్న జిల్లా క్రీడాకారులు

పాలమూరు, జనవరి 5: వరగంలోని పరకాలలో ఆదివారం ముగిసిన రాజీవ్‌గాంధీ మెమోరియల్ నేషనల్ కరాటే ఛాంపియన్ పోటీల్లో జిల్లా కేంద్రానికి చెందిన శ్రీహనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా క్రీడాకారులు మెరు గైన ప్రతిభ కన బరిచి పథకాలు సాధించారు. అండర్–12 కటాస్ విభాగంలో భవానీ, చందువర్ధన్ రజత పథకం, అండర్–8 కటాస్ విభాగంలో వరుణ్‌కుమార్ కాంస్య పథకం సాధించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ కోటకదిర వెంకటేశ్, క్రీడా సంఘం నాయకులు అభినందించారు.

వ్యక్తి అదృశ్యం

మక్తల్, జనవరి 5: మక్తల్ మండలం పారేవుల గ్రామానికి చెందిన రవి ఫొటోగ్రా ఫర్ అనే వ్యక్తి తెల్లవారుజాము నుంచి కని పించడంలేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇంట్లో అన్నద మ్ములతో చిన్నపాటి ఘర్షణ చోటుచేసుకున్నది. దీంతో రవిని వారు తీవ్రంగా బెదిరించడంతో మనస్తాపానికి గురై ఆదివారం తెల్లవారుజామున 3గంటల నుంచి ఇంట్లో కనిపించకుండా వెళ్లాడని పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు సెల్: 9705006143, 7569522 883నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

కృష్ణ, జనవరి 5 : మండలంలోని చేగుంట–ఐనాపూర్ మధ్య మట్టిరోడ్డును మరమ్మతు చేపట్టాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు. గతంలో వేసిన మొర్రం వర్షాలకు కొట్టుకుపోవడంతో మట్టిలోని రాళ్లు తేలి ద్విచక్ర వాహనదారులు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఈ మార్గంలో వెళ్లాలంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టు కొని వెళ్లాల్సి వస్తోందని ఆరో పించారు. రోడ్డుపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు తరుచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబధిత అధికారులు, ప్రజాప్రతిని ధులు స్పందించి రోడ్డును మరమ్మతులు చేప ట్టాలని కోరుతున్నారు. పాలకులు స్పందించక పోతే గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆందో ళన చేస్తామని హెచ్చరించారు.

జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

ధన్వాడ, జనవరి 5: జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి స్మారక డిగ్రీ కళాశాలలో ఈనెల 3నుంచి 4వరకు జరి గిన జిల్లాస్థాయి ఇన్‌స్పైర్, విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కన బర్చారు. పాఠశాలకు చెందిన 8వ తరగతి ప్రవీణ్, సైన్స్ టీచర్ అనీల్‌సింగ్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఆర్గానిక్ ఫార్మింగ్ ఎట్ హోమ్, నేచురల్ ఫామింగ్ అనే అంశానికి జూనియర్ విభాగంలో మొదటి బహుమతి అందుకొని రాష్ట్రస్థాయికి ఎంపికైందని ప్రిన్సిపాల్ రాజారాం పేర్కొన్నారు. 9వ తరగతికి చెందిన సాయి కిరణ్ సైన్స్, టీచర్ తిమ్మప్ప ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఈకో ఫ్రెండ్లీ వాటర్ హార్వెస్టింగ్ సోలార్ రోడ్, రిసోర్స్ మేనెజ్‌మెంట్ అంశానికి సీనియర్ విభాగంలో మొదటి బహుమతి పొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక య్యాడు. దీంతో వీరి ప్రదర్శనకు పాఠశాల కళాశాల సైన్స్ టీచర్లతోపాటు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ గోపీనాయక్ సహకరించారని.. వీరు ఈనెల మహ బూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ఎస్వీకేఎంలో ఈనెల 7నుంచి 9వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ మానక్ అవార్డు రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ ప్రదర్శనపై తెలంగాణ రాష్ట్ర గిరిజన గురు కులాల కార్యదర్శి సీతామ హాలక్ష్మి, రీజినల్ ఆఫీసర్ కల్యాణి అభినందించారు. కొండాపూర్ గిరిజన గురు కులం వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాంబ్యానాయక్, ఉపాధ్యా యులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

బహుమతి అందుకుంటున్న విద్యార్థి

'పాలమూరు' కు జైపాల్‌రెడ్డి పేరు పెట్టడం సరికాదు

నారాయణపేట, జనవరి 5: పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్‌రెడ్డి పేరు పెట్టడం సరికాదని పేట నియోజకవర్గ సామాజిక కార్యకర్త గవి న్నోళ్లశ్రీనివాస్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. జైపాల్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాకు చేసింది ఏమీ లేదని, ఈ ప్రాజెక్టుకు జైపాల్‌రెడ్డి పేరు పెట్టడం అంటే మొత్తం పాల మూరు జిల్లా ప్రజలు, రైతులను మోసం చేయడమేనని పేర్కొన్నారు. యూపీఏ హయాంలో జైపాల్‌రెడ్డి కీలకమంత్రిగా ఉండి వివిధ శాఖలు నిర్వ హించారని, అయినా పాలమూరులో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని వివరించారు. అవకాశం ఉన్నా కూడా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇప్పించలేదని.. ఆనాడు రాజశేఖర్ రెడ్డి దౌర్జన్యంగా అక్రమంగా పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను తరలిస్తే కనీసం నోరు మెదప లేదని విమర్శించారు. అలాంటి వ్యక్తి పేరును మాజీ సీఎం కేసీఆర్ ఎంతో కష్టపడి 90శాతం పూర్తి చేసిన ప్రాజెక్టుకు పెట్టడం తగదని తెలిపారు. కేవలం మీ మామ అయినంత మాత్రనా ఆయన పేరు పెట్టడం అంటే అధికారంతో ఏదైనా చేయవచ్చన్న నీ విప రీత ఆలోచన ధోరణి అని తెలంగాణ సమాజం అర్థం చేసుకుంటుందని పేర్కొన్నారు. నిజాం రజాకార్లు, భూస్వాములను ఎదిరించిన పండుగ సాయన్న పేరు పెట్టాలని డిమాండ్ చేస్తున్నా.., జైపాల్‌రెడ్డి పేరు పెట్టడాన్ని తెలంగాణ క్యాబినెట్ ఆమోదించడం సిగ్గు చేటైన విషయమని పేర్కొన్నారు. ఈ క్యాబినేట్ నిర్ణయంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నారాయణపేటరూరల్, జనవరి 5: పేట జిల్లా కేంద్రంలోని ఓ కన్వెన్షన్‌లో పదో తరగతి 2001–02 బ్యాచ్‌కు చెందిన ఆదర్శ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకొన్నారు.అలాగే వారు ఎవరెవరు ఏయే రంగాల్లో స్థిరపడ్డారో తెలియ జేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురు వులను పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, భాస్కర్‌రెడ్డి, రాఘవేంద్రచారి, జనార్దన్, శశిధర్, సుదర్శన్, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, సక్సేనా, శశికళ, శ్రీలత, రాజు, శ్రీధర్‌రెడ్డి, మల్లికార్జున్‌తోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ ఉపాధ్యాయులతో 2001–02 బ్యాచ్ విద్యార్థులు

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

పాలమూరు, జనవరి 5: మహబూ బ్‌నగర్ సుప్రభాత్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం తమ కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రుద్రోజి రావు, ప్రధానకార్యదర్శిగా రాఘవేందర్, కోశాధికారిగా ప్రవీణ్‌కుమార్‌ను ఎన్నికున్నారు. నూతన కమిటీని జిల్లా అధ్య క్షుడు లయన్ ప్రసాద్, వేదిక అధ్య క్షుడు డా.శశికాంత్, లయన్స్ క్లబ్ గవర్నర్ కోటేశ్వరరావు, మహేంద్రకుమార్‌రెడ్డి నూతన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు అశో క్‌కుమార్, రాములు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

మున్నూరు కాపు యువత, ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలు

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 5: మున్నూరు కాపు విద్యార్థులు, యువత, ఉద్యో గులకు ప్రతిభా పురస్కారాలు అందించనున్నట్లు మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యో గుల సంఘం జిల్లా అధ్య క్షుడు శ్రీనివాస్ తెలిపారు. మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రం టీచర్స్‌కాల నీలోని పవర్ బిల్డింగ్ అసోసియేషన్‌లో ఆదివారం నిర్వహించిన సన్నాహక సమా వేశంలో మాట్లాడారు. ఐఐటీ, జేఈఈ మెడిసిన్‌లో సీట్లు సాధించిన విద్యార్థులు, కమెండేషన్ అవార్డ్ ప్రశంసా పురస్కారాలు అందుకున్న ఉద్యోగులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, పోలీసు ప్రశంసా పతకాలు, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతీ, యువకులు, క్రీడారంగంలో ప్రతిభ కన బర్చిన క్రీడాకారులకు అవార్డులు ఈ ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. మహబూ బ్‌నగర్ సమీపంలోని పాలకొండలోని అనంత మారుతి గార్డెన్‌లో ఈ నెల 12న నిర్వహించే మున్నూరు కాపు విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు ఉద్యో గుల, విశ్రాంత ఉద్యో గుల సంఘం జిల్లా గౌరవాధ్య క్షుడు బుక్క స్వామి, ప్రధాన కార్యదర్శి కోరమోని శ్రీనివాస్, కోశాధికారి సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి పాశం గోపాల్, ఉపాధ్యక్షులు గోనెల వెంక టేశ్వర్లు, సంయుక్త కార్యదర్శులు ముర ళీకృష్ణ, నర్సిరెడ్డి, కార్యవర్గ సభ్యులు రమేశ్, బాల్‌రాజ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశమైన ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు

కుర్వ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 5: జిల్లా కేంద్రంలో కుర్వ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బైపాస్ రోడ్డులోని కురువ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన 2025 నూతన సంవత్సరం క్యాలండర్‌కు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతి థిగా హాజరై ఆవిష్కరించారు. కార్యక్రమంలో కుర్వ శ్రీశైలం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాలో కోత విధించడం అన్యాయం

నారాయణపేట టౌన్, జనవరి 5:మంత్రివర్గ సమావేశంలో రైతు భరోసాకు రూ.15వేలు కాకుండా రూ.12వేలకు కుదించడం రాష్ట్ర రైతాంగాన్ని అన్యాయం చేయడం తప్పా మరొకటి కాదని ఏఐయూ కేఎస్(అ ఖిల భారత ఐక్య రైతు సంఘం) జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయంతోనే రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై ఉన్న ప్రేమ ఎలాంటిదో అర్థం అవుతుందన్నారు. కౌలు రైతుల ఊసే లేదని, కౌలు రైతులకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని తెలిపారు. పండించిన 10 రకాల పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి సన్నరకానికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొని రైతులను మోసం చేశారని తెలిపారు. రూ.రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని ప్రకటించి ఇంకా లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయకుండా రేపు మాపంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పూర్తిస్థాయిలో రుణమాఫీ అయిందంటూ దబాయించడం జరుగుతుందన్నారు. రుణమాఫీ కాని రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. ఎకరాలోపు ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రూ.12వేలు అమలు చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా రెండు పంటలకు రూ.15వేలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనిప క్షంలో రైతు సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

నేడు, రేపు కొల్లూరులో ఓపెన్ టూ ఆల్ వాలీబాల్ టోర్నీ

నవాబ్‌పేట, జనవరి 5: మండలంలోని కొల్లూరులో పూలే, అంబేద్కర్ వాలీబాల్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో సోమ, మంగ ళవారం ఓపెన్ టూ ఆల్, రూరల్ విభాగాల్లో వాలీబాల్ టోర్నీ నిర్వ హిస్తున్నట్లు నిర్వాహకులు చందర్‌నాయక్, రమేశ్, ఖాజా మైనోద్దీన్, కృష్ణ గౌడ్ తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు రూ.300 ఎంట్రీ ఫీజు చెల్లించి తమ జట్టు పేరును నమోదు చేసుకోవాలని కోరారు. పోటీల్లో గెలు పొందిన జట్లకు ప్రథమ రూ.30వేల నగదు, ద్వితీయ రూ.15వేల నగదు, తృతీయ రూ.10వేల నగదుతోపాటు ట్రోఫీలు అంద జేయడం జరుగుతుందని వివరించారు. రూరల్ విభాగంలో గెలుపొందిన విజేత జట్టుకు రూ.10వేలు, రన్నరప్ జట్టుకు రూ.5వేల నగదుతో పాటు ట్రోఫీలు అందజేయడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9949838759, 9849539483 నెంబర్లను సంప్రదించాలని కోరారు. పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. టోర్న మెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. క్రీడాకారులు, క్రీడా భిమానులు అధికసంఖ్యలో హాజరై పోటీలను విజయవంతం చేయాలని వారు కోరారు.

స్నేహితురాలి కూతురి పెండ్లికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

మూసాపేట, జనవరి 5: మండల కేంద్రంలో 1992–1993వ సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు తమ స్నేహితురాలు జరీనా బేగం కూతురు(మన్విత) పెండ్లికి స్నేహితులంతా కలిసి రూ.40వేల ఆర్థిక సాయం చేశారు. ఆదివారం జడ్చర్లలో వారి ఇంటికి అందుబాటులో ఉన్న స్నేహితులు వెళ్లి డబ్బులను అంద జేశారు. మూడు దశాబ్దాల కిందట చదువుకున్న మమకారంతో స్నేహితురాలిని ఆదుకోవాలనే ఉద్దేశంతో ముందుకొచ్చి తోడ్పాటును అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తబసు మ్‌సుల్తానా, దంతేశ్వర్, ముజా హిద్, మహ్మద్‌పాషా, వెంకటయ్య, రవీందర్ గౌడ్, రాజు, చంద్రమౌళి, నాగయ్య, చంటిబాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బతుకు దెరువు కోసం వచ్చి..

బాలానగర్ (రా జాపూర్), జనవరి 5: బతుకు దెరువు కోసం సొంత రాష్ట్రాన్ని.. సొంత మనుషులను వదిలొచ్చిన ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన చోటుచేసుకున్నది. జాతీయ రహ దారిపై రాజాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శీతల గిడ్డంగి సమీపంలో శనివారం ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన విషయం తెలిసిందే. మృతుని వద్ద లభించిన సెల్‌ఫోన్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులకు మృతుడి వివరాలు లభించాయి. ఎస్సై రవి వివరాల ప్రకారం.. తమిళనాడుకు చెందిన గోకుల్ (45) బతుకు దెరువు కోసం రాజా పూర్ పరిసర ప్రాంతాల్లోని పరిశ్రమల్లో పనిని వెతుక్కుంటూ రైలులో వచ్చి శనివారం అర్ధరాత్రి రాజాపూర్ రైల్వేస్టేషన్లో రైలు దిగాడు. చీకట్లో రహదారిని దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. సోమవారం శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు హెచ్‌సీ సుభా శ్‌రాథోడ్ తెలిపారు. మృతుడికి భార్య రష్మిక, ముగ్గురు పిల్లలు ఉన్నారు.